


శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్  ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 06

సంచిక : 2

**నేపథ్యం:**

**విశ్వ విభుడు**


శ్రావణ పౌర్ణమి

ఆగష్టు 12, 2022


| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | http://saimastersevatrust.org/Speeches/Steps%20for%20Seeing%20Baba%20in%20All%20024.mp3 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అందరిలోనూ, అంతటనూ భగవంతుడు ఉన్నాడని భావన రావటం మొదటి మెట్టు. ఇది చేస్తే రాగద్వేషాలు నశిస్తాయి. మనం పూర్వ జన్మలో చేసినదే ఋణానుబంధాల రూపంలో భగవంతుడు మనకు చేయిస్తున్నాడు. ఆయనే చేయిస్తున్నాడనే అవగాహన తెచ్చుకోవటం ముఖ్యం. ఆ అవగాహనతో కృతజ్ఞతగా ఉండటం మరీ ముఖ్యమని సార్ చెపుతున్నారు.

శ్రీ కైవల్యపదంబు జేరుటకునై చింతించెదన్ లోకర

క్షైకారంభకు భక్తపాలనకళాసంరంభకున్ దానవో

ద్రేకస్తంభకు గేళిలోలవిలసద్దృగ్జాలసంభూతనా

నాకంజాతభవాండకుంభకు మహానందాంగనా డింభకున్.


శ్రీ కైవల్య పదము పొందుట కొరకు నేను లోకరక్షాపరాయణుడు, భక్తపాలనమే ఒక కళగా ఆచరించేవాడు, దానవుల యొక్క ఉద్ధృత, వికృత క్రియాకలాపములను అరికట్టేవాడు, లీలావలోకనమాత్రము చేత భువన, గగన, బ్రహ్మాండాలను సృజించిన వాడు, నంద మహారాజు గారి యొక్క ఇల్లాలి ముద్దులబిడ్డడైన చిన్నారి శ్రీకృష్ణుని (బాలకృష్ణుని) ధ్యానిస్తున్నాను.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్




శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి





సద్గురు శ్రీ  సుబ్బరామయ్య మహారాజ్

# విషయ సూచిక



| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 13 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


| | | |
|---|---|---|
| 3 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | 26 |
| 4 | సార్ లెటర్లు | 28 |
| 5 | నిత్య సత్యులు శ్రీ సార్ | 30 |


## సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

సద్గురువునకు భగవంతునికి గల అనంతనామాలలో “విరాట్ పురుషుడు”, “విశ్వవిభుడు” అనే నామం ఒకటి. విశ్వమంతా తన రూపముగా కలిగి, సాక్షిగాను ఉంటూ, నియమించిన నడిపించువాడు, అని అర్థం. శ్రీ సాయి “నీవు చూసేదంతా కలిసి నేను” అనీ, శ్రీ వెంకయ్య స్వామి వారు “చంద్ర మండలం గూర్చి - అదెంతయ్యా లెయ్య వేలడంత లేదు” అని, “ఏతావానస్య మహిమా | అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః | పాదో ౽స్య విశ్వా భూతాని | త్రిపాద స్యామృతం దివి ||” అన్న శాస్త్ర వాక్యము దీనికి వివరణలు. అమెరికాకు వెళ్ళిపోతున్నాను మీకు ఎంతో దూరంగా అని బాధపడుతున్న భక్తురాలితో శ్రీ రమణ భగవాన్ “నా లో దూరంగా ఎలా వెళ్లగలవు ? (అమెరికా నా నుంచి వేరుగా ఉంటే కదా)” అన్న వాక్యము, రష్యా - జపాన్

యుద్ధంలో క్యారే కిషన్ వాలి నావ మునిగిపోతుంటే షిరిడీలో సాయినాథుడు తడిసి ఆ నౌకను సురక్షితంగా వడ్డుకు చేర్చిన వంటి అనుభవాలు, శ్యామాకు బ్రహ్మ, విష్ణు, శివ లోకాలు దర్శనం చేయించి వీనికి అతీతమైనది మనం కోరవలసినది అని తెలపడం, రమణ మహర్షి వారి తల్లిని అన్ని జన్మలలో ఉండే కర్మలు నశింపజేసి మోక్షం ఇవ్వడం మొదలగు అనుభవాలు అన్ని సద్గురుని విరాట్ స్వరూపానికి, విశ్వవిభుడు అనే గుర్తింపుకు తార్కాణాలు.

విరాట్ పురుషుడు, విశ్వవిభుడు అయిన సద్గురువే సర్వవ్యాపిగా ఉంటూ ఏమి చేస్తారు ? మనం చేయవలసినది ఏమిటి ? అనే ప్రశ్నలకు సమాధానం శ్రీ మాస్టారు, సార్ రచనలు అన్నింటిలోనూ వారి ఆచరణలోనూ అడుగడుగునా ప్రకటమవుతుంది. శ్రీ మాస్టారు ధ్యానయోగ సర్వస్వంలో ఇలా రాస్తారు: “మనం స్వతంత్రం లేని దాని సహస్రాంశ భాగాలము, స్వతంత్రించి ఒక దగ్గర ఉండడం కానీ, ఉండకపోవడం కానీ చేయలేము. కానీ మనం ఎందులో భాగమో దాని సాంగత్యము, రక్షణ గుర్తిస్తే సంతోషం రూపంగా, గుర్తించకుంటే దిగులు, దుఃఖము, భయాల రూపంలో వెన్నంటి నడిపిస్తుంది” అని. “శివుని ఆజ్ఞ లేకుండా చీమైనా కుట్టదు” అన్న శాస్త్రవాక్యం కు వివరణగా ఇది ఉంది.

మనము చేయవలసినది ఇంతటి విశాల విశ్వంలో అణువణువునా ఇమిడి ఉండి దీనిని నియమించిన నడిపిస్తూ సర్వసాక్షిగా ఉండే సద్గురుని విరాట్ స్వరూపాన్ని, విశ్వవిభుని రూపాన్ని లీలను సంతోషంగా నిరంతరం తిలకిస్తూ, మనలోని వారి ప్రేరణను అనుసరించి నడుచుకోవడము, అంటే శరణాగతి అని శ్రీ మాస్టారు, సార్ సూచించి ఆచరించినట్లు అనిపిస్తుంది. శ్రీ మాస్టారు ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్నప్పుడు సైతం వారి సహాయం ఆశించి వచ్చే వారికి తగిన సహాయం చేస్తుండేవారు. ఎందరో విద్యార్థులను, ఆశ్రితులను పోషిస్తుండేవారు. ఒక భక్తులు శ్రీ మాస్టారు తో "మీరు ఇలా ముందు వెనక చూడకుండా సహాయం చేస్తే ఎలా సార్?" అంటే "సాయినాథుడు నా వద్దకు వారిని ఎందుకు పంపించాలి ?" అంటారు.

ఆ విశ్వవిభుని సంకల్పం, ఆదేశం, అనుమతి లేనిదే ఏ చిన్న కలయిక, పరిస్థితి ఏర్పడదని, ఆ విశ్వవిభుని ఎరుకతో, శరణాగతితో నడుచుకోవడమే మన ధ్యేయం అని శ్రీ మాస్టర్ ఆచరణ తెలుపుతుంది.

మాస్టారు, అలివేలు అమ్మగారు, శ్రీ సుబ్బరామయ్య సార్, అమ్మగారు వీరి ఆచరణలు కూడా "ఋణానుబంధాన్ని విశ్వసించి

గుర్తుంచుకో, ఏ ప్రాణిని తోలివేయవద్దు" అన్న సాయి వాక్కుకు ఆచరణ పూర్వక వివరణలు.

శ్రీ సుబ్బరామయ్య సార్ కలిచేడులో ఉంటున్నప్పుడు వారి ఇంటి ముందు హమేషా ఉండేది. సార్ వాళ్ళ మావగారు సార్ తో ఎందుకు రా దానిని ఇక్కడ ఉండనిస్తున్నావు, తరిమేయరాదా అన్నారు. సార్ ఆయనతో అది మనం అన్నం పెడుతున్నామని రాలేదు దానికి మనకి ఋణానుబంధం వాళ్ళ రాలేదు అని సమాధానం చెప్పారు. అలాగైతే కొన్ని రోజుల పాటు ఏమీ పెట్టకు అప్పుడు చూడు అని సార్ వాళ్ళ మావగారు అన్నారు. అలానే చేసినా ఆ కుక్క ప్రతి రోజూ సార్ వాళ్ళ ఇంటి దగ్గరే ఉండేది. అంటే సార్ తమ గురువుగారు భరద్వాజ మాస్టారు చెప్పిన విషయాన్ని పరీక్షించి సరైన అవగాహనతో జీవించారు.

ఒకసారి సత్సంగంలో మందిరాలలో భగవంతునికి నివేదన చేసేటప్పుడు ఎవరూ చూడకుండా చేస్తారని, నివేదన తర్వాత ఆ నైవేద్యాన్ని ఎంతమంది చూసినా ఏ చెడు గుణాలు దానికి సోకవు, దానిని సవీకరించిన వారికి రావు అని చెప్పారు. అదెలా అని వేణు గోపాల్ గారు ప్రశ్నించినప్పుడు దానికి సార్ హృద్యంగా "వాళ్ళు చెప్పినప్పుడు మనం నమ్మద్దా!" అని సున్నితంగా సమాధానమిస్తారు. వీటిని బట్టి మనం ఎంతగా మన సద్గురువుని నమ్మటం,

వారి మాటలను మన జీవితంలో అనుష్టించాలో సార్ చెప్పకనే చెపుతున్నారు.

అనంతమైన విశ్వము, సృష్టి తన రూపంగా గల విశ్వవిభుని అనుమతితోనే సర్వము జరుగుతోంది. "సర్వానికి భగవంతుడే కర్త", "అల్లా మాలిక్" అన్న ఎరుకతో వర్తించమని పై సూక్తి వారి ఆచరణలు బోధిస్తున్నాయి. అలా నడుచుకుంటే "ఎవరు సంపూర్ణంగా దైవాన్ని విశ్వసించి, ధర్మాన్ని ఆచరిస్తారో, వారి రక్షణ భారం సంపూర్ణంగా నేనే వహిస్తాను" అన్న శ్రీ మాస్టారి ధ్యానయోగసర్వస్వం లో వ్రాసిన వాక్యం అమలులోకి, అనుభవానికి వస్తుంది. శ్రీ సార్ గురుస్తుతిలోని అనుభవాలు, శ్రీ మాష్టారి జీవనము దీనికి సజీవ నిదర్శనాలు.

ఇలా "భగవంతుడే యజమాని అని ఎరుకతో నడవడానికి", "మనము స్వప్రయత్నం చేయడము" పరస్పర విరుద్ధము అనిపిస్తాయి. అన్నీ భగవంతుని, విశ్వవిభుని సంకల్పంతోనే జరిగేటప్పుడు మన ప్రయత్నం అవసరమేమి? ఉపయోగమేమి? ఏమి చేయాలి? భగవంతునికి శరణాగతితో ఉంటే నిజంగా పనులు జరుగుతాయా? అనే సంశయాలు మనకి ఉండకపోవు.

**ప్రతి సంవత్సరము స్వామి లీలల పుస్తకము ప్రచురింపబడటం :** శ్రీ సార్ స్వామి ఆజ్ఞ ప్రకారం గొలగమూడి దాటకుండా నియమ పాలన చేస్తూ ఎక్కడికీ పోకున్నా ప్రతి సంవత్సరము స్వామి లీలలతో కూడిన పుస్తకము ప్రచురింపబడేది. అన్ని అనుభవాలు శ్రీ సార్ సేకరించడం ఎలా సాధ్యపడింది? అనే సన్నివేశం పై ప్రశ్నలకు సమాధానంగా నిలుస్తుంది. శ్రీ సార్ గొలగమూడి లోనే ఉన్నప్పటికీ స్వామి ఆదేశానుసారము పాటించే నియమపాలనకు సంతసించి, స్వామి అనుభవాలను చెప్పేందుకు ఎందరినో శ్రీ సార్ వద్దకు శ్రీ వెంకయ్య స్వామి వారే పంపేవారు. కొందరికి స్వప్నాదేశమై బ్రహ్మంగారి మఠం వద్దకు వచ్చి శ్రీ సార్ కు వారి అనుభవాలు చెప్పేవారు. కొందరికి ప్రత్యేకంగా వారి అనుభవాలను శ్రీ సుబ్బరామయ్య సార్ కి చెప్పి కానీ వెళ్ళవద్దు అని కూడా స్వామి చెప్పిన సన్నివేశాలు కలవు. కొందరిని వెళ్ళి శ్రీ సార్ ని దర్శించుకోమని, కలవమని చెప్పినవి ఉన్నాయి. ఆత్మ ప్రేరణ ద్వారా స్వామి అనుభవాలను పంచుకొన్నవారు కొందరు.

శ్రీ సార్ లీలా సేకరణ చేసేటట్లు, శ్రీ సార్ కు ఎందరో అనుభవాలు వారి వద్దకే అందేటట్లు చేసి, నియమపాలనకు ఆటంకం లేకుండానే స్వామి సేవగా ఎన్నో పుస్తకాలు వెలుగులోకి వచ్చేటట్లు చేశారు. విశ్వవిభుని పై ఎరుకతో జీవనం సాగిస్తే సర్వము చేయబడతాయి,

జరగబడతాయి, అవసరమైనవి ఏవి ఆగిపోవు అని తెలుపుతుంది ఈ అనుభవం.

శ్రీ కృష్ణమాచార్యులు గారు "దక్షయజ్ఞం" గురించి అద్భుతమైన వివరణ ఇస్తూ, వాక్కు నాలుగు స్థాయిలలో ఉంటుంది అని 1) బయటకు భాష ద్వారా వచ్చే వాక్కు, 2) వాక్కుకు ముందుగా లోపల భావాన్ని భాషగా మార్చు ట్రాన్సిలేషన్ జరగడం, 3) దానికి ముందుగా మనలో ఆ విషయం (భాషతో ప్రమేయం లేకుండా) తెలపాలన్న సంకల్పము, ఆలోచన, 4) వీటికి హృదయం నుండి వెలువడే పరావాక్కు, ప్రేరణ ఉంటుందని చెబుతారు. "మన నుండి వాక్కు వెలువడుతుంది, కానీ వాక్కుని మనం పలకటం కాదు" అంటారు ! *[అంతేకాదు ఈ నాలుగు వాక్కులను ధ్యానించటమే అన్నిటికీ మూలమని, దానిని బ్రహ్మ విద్యగా వేదం, పురాణాలు చెపుతున్నాయి. ఇలా నాలుగు దశలలో సృష్టి జరిగిందని అందుకే బ్రహ్మకు నాలుగు ముఖాలుగా చెపుతారు అని కూడా మాస్టర్ E. K. గారు చెప్పారు ]*

అదే రీతి విశ్వవిభుని, విరాట్ పురుషుని సంకల్పానుసారము సర్వము జరగబడతాయి. ఈ విశ్వచలనం వంటి మెగాస్కేల్ ఈవెంట్స్ నుండి ఏ పూచిక పుల్ల ఎచ్చట ఉండాలి ? నీళ్ళ ఋణము, నిద్ర ఋణము తీర్చుకోవడము, వీనిని అనుసరించి ఏమి (ఏ నీటి బొట్టు) త్రాగబడాలి? ఏ గాలి పీల్చబడాలి ? ఎవరు ఏమి త్రాగుతారు ? ఏ గాలి పీలుస్తారు ? ప్రతి

మెతుకు పై వారి పేరు రాసి వేయబడి ఉంటుంది అన్నట్లు, ఎవరు (ఏ మెతుకు) ఏమి తింటారు? ఇంతటి  మైక్రోస్కేల్ ఈవెంట్స్ వరకు విశ్వవిభుని సంకల్పానుసారమే  జరుగుతాయి. ఎవరు, ఎప్పుడు, ఎలా ఉండాలి? ఎలా నడుచుకోవాలి? మొదలగు అన్నీ  సర్వత్రా సర్వదా నిర్వహింపబడుతుంటే, "నేను" అనే అజ్ఞానం వల్ల "మనం" రాగద్వేషాలకు గురి అవ్వడం, భయ, అసూయ మొదలుగునవి  వహించడం, తత్పర్యవసానంగా దుఃఖం కలగడం జరుగుతుందని, ఈ మహాత్ములందరి వాక్యాలు, ఆచరణా తెలుపుతాయి.

రామకృష్ణ పరమహంస మానవునికి ఉండే స్వతంత్రం గూర్చి ఈ విశాల విశ్వంలో గుంజకు ఎద్దును కట్టివేస్తే, ఆ పరిధిలో మాత్రమే తిరగ గలిగే ఎద్దును ఉదాహరణగా చెబుతారు.  **విశ్వవిభుడు ఏర్పరిచిన పరిధిలోనే  సర్వం జరుగుతుంది అన్న ఎరుకతో సత్యం, ధర్మం తప్పకుండా నడవయత్నమే మన మనుగడకు దుఃఖ నివృత్తికి మార్గం** అని ఈ ఉదాహరణ తెలుపుతుంది.

అన్నీ దైవ నిర్ణయం ప్రకారం జరిగితే మనం చేయవలసింది ఏమిటి? అన్న ప్రశ్నకు శ్రీ  మాస్టర్ సమాధానం **"దైవం నిర్ణయం పై అచంచల విశ్వాసంతో సత్యం-ధర్మం తప్పకుండా నడుచుకోవడమే !"** అన్నది. ఆ ఎరుకతో మనం చేయవలసిన కర్తవ్యాన్ని బోధిస్తుంది.

ఈ ఎరుకతో శరణాగతతో నడుచుకుంటే “మనం చేయవలసినవి - మన చేత చేయబడతాయి” అన్నదానికి శ్రీ మాస్టారు, శ్రీ సార్ జీవన విధానమే సజీవ ఉదాహరణ.

1. శ్రీ సార్ కలిచేడు నుండి గొలగమూడికి తమ నివాసము మారటం
2. శ్రీ సార్ ఇంటి క్రింద పెద్ద బండ రాయి ఉండటంతో పునాదులు లేకుండా కట్టించటం
3. శ్రీ సాయి మాస్టర్ నిలయం నిర్మాణం
4. స్వామి సమాధి మందిరంలో పూజారిగా ఎన్నో సంవత్సరాలు చేయించుకోవడం, తర్వాత పూజ విరమింప చేయడం
5. స్వామి పై ఎన్నో పుస్తకాలు వ్రాయించడం
6. ఎందరో ఆశ్రితులకు ఆధారంగా ఉంటూ స్వామి సేవ చేయించడం
7. బ్రహ్మంగారిమఠం నిర్మాణం, బ్రహ్మంగారి మఠానికి ఆసరాగా భక్తుల ఆవాస నిర్మాణం, సాయి మాస్టర్ విద్యాలయం -2, ధ్యాన మందిరం మొదలగు వాని నిర్మాణము **ఇవన్నీ ముందుగా ఆలోచన లేకనే స్వామి ప్రేరణ కలిగించి సమకూర్చి చేయించడం.** శ్రీ సార్ జీవనంలో విశ్వవిభుని సామర్థ్యానికి అద్దం బట్టే సన్నివేశాల మాలికగా కనిపిస్తుంది.

ఈ గుర్తు నిలిస్తే "నేను ఇలా చేశాను, వారు ఇలా చేశారు, దీనివల్ల ఇలా జరిగింది", అనే అజ్ఞాన భావాలన్నింటికీ తెరబడి శ్రీ మాస్టర్, సార్ సూచించిన చరమ వాక్యం "LIVE AT THE PRESENT MOVEMENT" అమలులోకి వస్తుంది. ఆ విశ్వవిభుని విలాసాన్ని తైలధార వలే తిలకిస్తూ అందులో భాగమై ఉండడమే జరిగేది అని శ్రీ సార్, "మాస్టారి బోధామృతం" లో చెబుతారు. అట్టి మార్పును మనందరికీ ప్రసాదించమని, వారి శుభ్ర మార్గంలో నడిపించమని ప్రార్థిద్దాము.

## భక్తుల అనుభవాలు

నా పేరు మహేష్ అనంతపురం 2004లో నలుగురు కలిసి సైకిల్ యాత్ర వచ్చాం. అనంతపురంలో మాకు వరుసకు అన్నయ్య శేష సాయి రాజుగారు శ్రీ పెసల సుబ్బరామయ్య మాస్టర్ గారికి ఒక లెటర్ రాసి సార్ కిమ్మని మాకు ఇచ్చారు. అందులో ఏముందో మాకు తెలియదు మేము గొలగమూడికి వెళ్ళిన తర్వాత అక్కడ సుబ్బరామయ్య సార్ గారు ఎక్కడ ఉంటారని విచారించగా సార్ అడ్రస్ చెపుతూ మీరు ఇప్పుడు కలవడం కంటే సాయంకాలం బ్రహ్మంగారి గుడిలో సత్సంగం చేస్తారు, అక్కడ వెళ్లి మీరు సత్సంగం వింటూ సుబ్బరామయ్య సార్ వారిని కలవచ్చు అన్నారు. మేము అదేవిధంగా వెళ్ళాము. మేము వెళ్లేటప్పటికీ సత్సంగం ప్రారంభమైంది.

మేము నమస్కరించి అక్కడే కూర్చున్నాం. ఆ సత్సంగంలో ప్రాణం విలువ గురించి ప్రస్తావన వచ్చింది. అప్పుడు సార్ గారికి జరిగిన ఒక సంఘటన ఇలా చెప్పారు. "నేను నెల్లూరుకు పనిమీద వెళ్లాను అనుకోకుండా నాకు ఆరోగ్యం బాలేకపోయింది వెంటనే దగ్గరలో ఉన్న డాక్టర్ను సంప్రదించాను వారు 50 రూపాయలు ఫీజు అడిగారు. సార్ నేను తీసుకురాలేదు. వెళ్లి తెస్తాను ముందు నాకు ట్రీట్మెంట్ ఇవ్వండి అన్నారు. వారు నమ్మకం లేనట్టు మాట్లాడారు. నా బయోడేటా చెప్పాను అప్పుడు వారన్నారు నువ్వు చస్తే ఇక్కడ బాధ్యత ఎవరు వహిస్తారు వెళ్ళు అన్నారు. అప్పుడు నాకు చాలా బాధ కలిగింది. ఒక వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉంటే కాపాడవలసిన డాక్టర్ గారు అంత నిర్లక్ష్యంగా మాట్లాడడం అమానుషమన్నారు. ప్రాణం కంటే ₹50 ఎక్కువ ఉన్నట్లు ఆ డాక్టర్ గారు వ్యవహరించారు అన్నారు". అక్కడ పూజారిగా వ్యవహరిస్తున్న ఒక ముసలామె సార్ గారిని ఓదార్చారు. అంతటితో సత్సంగం ముగిసింది అక్కడున్న ముసలామె హారతి ఇచ్చి ప్రసాదాలు ఇచ్చింది. సార్ గారు అవధూత లీల గ్రంథంలో బయటకాని దేవాలయంలో ఇచ్చే ప్రసాదం కానీ సారు గారు స్వీకరించారని చదివాము. మేము అది గమనిస్తున్నాం ఆమె సార్ కి ప్రసాదం ఇచ్చింది సార్ గారు తీసుకున్నారు కానీ తినలేదు జేబులో వేసుకున్నారు. తర్వాత మేము సార్


గారికి నమస్కరించి లెటర్ ఇచ్చాం. సార్ గారు చదివి మీరు సైకిల్ యాత్ర వచ్చారా అని అడిగారు. అవునన్నాను. మీరు చరితార్ధులయ్యారయ్యా అని ఆశీర్వదించారు. మేము చాలా సంతోషించాం. ఇందులో మీకు అకామడేషన్ ఇవ్వమని రాశారు. మా ఆశ్రమానికి రండి అని పిలిచారు సార్. మీ ఆశ్రమం ఉందని మాకు తెలియదు. మా అన్నగారు చెప్పలేదు మేము ఉదయమే వెళ్లి భరద్వాజ్ మాస్టర్ ఆశ్రమంలో లాకర్ తీసుకున్నాము. సార్ గారు సరే అన్నారు. అటు తర్వాత 2007 ప్రాంతంలో వెంకయ్య స్వామి వారి మాల ధరించి గొలగమూడి కి వచ్చాము. అదేవిధంగా సుబ్బరామయ్య సార్ ని దర్శించాం. ఇప్పుడున్న ఆశ్రమానికి ఎదురుగా పునాది ఉండేది అప్పుడు ఇల్లు కట్టలేదు. అక్కడ ఇసుకదిబ్బలు ఉన్నాయి. ఆ ఇసుకదిబ్బపై శ్రీ సార్ గారు నగేష్ గారు ఒక ఇద్దరు ముగ్గురు అమ్మాయిలు సార్ ఓల్డ్ స్టూడెంట్స్ అక్కడ ఉన్నారు. నేను శ్రీ సార్ గారి పాదాలను తాకి నమస్కరించాను. వెంటనే సార్ గారు నా పాదాలను తాకి మొక్కారు అని నేను రెండు అడుగుల వెనక్కి వెళ్ళాను. నేను బాధపడుతూ ఏం సార్ ఇలా చేశారన్నా? "అయ్యా అందరిలోనూ భగవంతుడు ఉన్నాడు కదా అన్నారు ఇంకెప్పుడు పాదాలు మొక్కొద్దండి" అని సార్ చెప్పారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

తర్వాత మీదేవూరయ్యా అన్నారు. అనంతపురం సార్ అన్నా. సార్ చెప్పారు: మీ అనంతపురం వెళ్లినప్పుడు అక్కడ ఒక అబ్బాయిని చూపి “దేవుళ్ళతో డైరెక్ట్ గా మాట్లాడుతాడు ఈ అబ్బాయి” అన్నారు ఒకరు (రాజు అనే వారు). వెంటనే నేను ఒక చీటీలో ముందే  రాసి అరచేతిలో పెట్టుకుని ఇందులో నా సమస్య ఉంది ఎలా తీరుతుందో దేముని అడిగి చెప్పమన్నాను.  ఆ పిల్లవాడు అరగంటసేపు ఏదేదో ఆలోచించి చివరికి 108 ప్రదక్షిణలు చేస్తే మీ సమస్య తీరుతుంది అని చెప్పారు.  అప్పుడు వెంటనే ఆ చీటీ విప్పి ఆ పిల్లవాడికి చూపించాను. అందులో నా పుట్టిన తేదీ ఎంత అని రాసి ఉంచాను. ఆ చీటీ చూసి అబ్బాయి నివ్వెరపోయాడు. 108 ప్రదక్షిణలు చేస్తే పుట్టిన తేదీ తెలుస్తుందా? సమస్య తీరుతుందా? అని అడిగాను.  వెంటనే నేను “చూడండి రాజుగారు ఇట్లాంటి వాళ్ళని మీరు నమ్మకండి నా వద్దకు తీసుకురాకండి” అని చెప్పాను. అయన  అన్నారు *‘సుబ్బరామయ్య సార్ గారు గొప్ప చమత్కారి కూడా ఎవరికి ఎలా బుద్ధి చెప్పాలో బాగా తెలుసు వారు ఏదైనా ముక్కు సూటిగా మాట్లాడతారు’.*

అటు తర్వాత గొలగమూడికి వెళ్లిన ప్రతిసారి శ్రీ సుబ్బరామయ్య సార్ గారిని దర్శించేవారము.  ఎందుకంటే వారి యొక్క నియమ పాలన,  వారికి ఉన్న గురుభక్తి, పద్ధతులు, ప్రవర్తన, మాట తీరు ముఖ్యంగా అవధూత లీల గ్రంథంలో చిన్న చిన్న పదాలతో ఎంతో అర్థాన్ని ఇమిడ్చి ప్రతి ఒక్కరికి


అర్థమయ్యేలా రచించారు. నేను వెంకయ్య స్వామి కి సంబంధించిన లీలలు సెల్ ఫోన్ లో రికార్డింగ్ చేసి మా ఫ్రెండ్స్ అందరికీ వాట్సాప్ లో పంపేవాడిని. ఆ విధంగా అందరికీ వినిపించాలని ఒక తపన ఒకసారి నేను శ్రీ పెసల సుబ్బరామయ్య గారు రాసిన మౌన బోధ అనే గ్రంథం సెల్ఫోన్లో రికార్డింగ్ చేసి అందరికీ పంపాలని శ్రీ స్వామివారిని సార్ గారిని ప్రార్థించాను. పదాల ఉచ్చరణ సరిగా లేదని అందరూ ఏమనుకుంటారో అని అనుకున్నాను. అయినా అందరికీ పంపించాలి అని స్వామిని సుబ్బరామయ్య సార్ గారిని ప్రార్థించాను. మొదటి రోజు అందరికీ పంపిన తర్వాత ఆ రాత్రి శ్రీ సుబ్బరామయ్య సార్ గారు కలలో కనిపించారు. సార్ గారు తెల్లని గడ్డంతో మెరిసిపోతున్న ముఖంతో కనిపించారు. అటు తర్వాత సార్ రచించిన శ్రీ మాస్టారు గారి బోధామృతం రికార్డింగ్ చేస్తుండగా ఒకరోజు భరద్వాజ మాస్టర్ గారు స్వప్న దర్శనమిచ్చారు. తర్వాత సుబ్బరామయ్య సార్ గారు నాకు కలలో కనిపించి కొంతమంది సేవకులతో మా ఇంటికి వచ్చారు. నేను మేడపైన మా ఇంట్లో ఉన్న లైబ్రరీ లో పుస్తకాలని చూపిస్తున్నాను. సుబ్బరామయ్య సార్ గారు వచ్చారని మా పిల్లలు చెప్పగా ఏదైనా ఒక మంచి పుస్తకం శ్రీ సార్ గారితో చదివిద్దాం అనుకున్నా. పుస్తకం తీసుకొని కిందికి వచ్చేలోగా సుబ్బరామయ్య సార్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

గారు వెళ్లిపోయారు. నేను బాధపడ్డాను. తర్వాత మహాత్ముల ముద్దుబిడ్డడు పారాయణం చేస్తుండగా శ్రీ భరద్వాజ్ మాస్టర్ గారిని స్వప్న దర్శనం ఇవ్వమని ప్రార్థించాను. మాస్టర్ గారికి బదులుగా శ్రీ పెసల సుబ్బరామయ్య సార్ గారు కలలో మా ఊరికి దాదాపు 40 మంది స్వామి సేవకులను తీసుకొని మా ఊర్లో ఒక వైశ్యుల ఇల్లు ఉంది, అది పెద్దది, ఆ ఇంటి ముందు ఖాళీ స్థలం ఎక్కువ ఉంది. అక్కడికి శ్రీ సార్ గారు సైన్ గుడ్డ బనియన్తో మోకాళ్ళ వరకు ఒక నిక్కర వేసుకొని తెల్లటి జుట్టు చిన్న గడ్డం ఒక రమణ మహర్షిలా ఆ 40 మందికి ముందు కూర్చున్నారు. మా ఊరిలో చాలామంది సుబ్బరామయ్య సార్ గారిని దర్శించడానికి వచ్చారు ఆ తర్వాత నాకు కల అంతమైంది మాస్టర్ గారి దర్శనం కోరగా శ్రీ పెసల సుబ్బరామయ్య సార్ గారు కలలో సాక్షాత్కరించారంటే శ్రీ భరద్వాజ మాస్టర్ గారు శ్రీ పెసర సుబ్బరామయ్య మాస్టర్ గారు వేరు కాదని వీరిద్దరూ ఒకటే అని ఆ స్వప్నం ద్వారా నాకు నిరూపణ అయింది. అంతకుముందు నేను సుబ్బరామయ్య సార్ గారు కేవలం ఒక సాధకుడు అనుకున్నా ఆ స్వప్న దర్శనం తర్వాత వారు కూడా జగద్గురు వని నాకు తెలియపరిచారు.

🙏🙏🙏

శ్రీమతి గంట సుగుణమ్మ గారు శ్రీ వెంకయ్య స్వామి తో గల అనుభవాలను ఇలా పంచుకున్నారు. వీరి స్వగ్రామము తలుపులు చెర్లోపల్లి. వీరి తాత గారి పేరు నూతేటి వెంగమ నాయుడు గారు, నాయనమ్మ గారి పేరు నూతేటి ఆదెమ్మ గారు, తండ్రి గారు శ్రీ నూతేటి రామానాయుడు గారు, తల్లి గారు శ్రీమతి సుబ్బమ్మ గారు. శ్రీ అల్లు భాస్కర్ రెడ్డి గారి సత్సంగంలో వీరిలా చెప్పారు : "నేను చిన్నప్పటినుండే వెంకయ్య స్వామి వారిని చూశాను. మా నాయనమ్మ తాతలకు సంతానము కలగకముందే భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి వారు మా ఇంటికి వచ్చేవారు. మా నాయనమ్మ తాతను వెంకయ్య స్వామి వారు పిన్నమ్మ చిన్నాయన అని పిలిచేవారు. ఒకరోజు మా ఇంటికి వచ్చి మూడు సంవత్సరాల మా పెదనాన్న ఓబయ్య నాయుడు గారికి ఆరోగ్యం బాగాలేదు. "వెంకయ్య వాడి చేయి చూసి చెప్పు" అని మా నాయనమ్మ అడిగింది. అప్పుడు శ్రీ స్వామి వారు మా పెదనాన్న చేయి చూసి అబ్బే అబ్బే అంటూ వెళ్ళిపోతున్నారు. మా నానమ్మ వెంటనే ఏమి చెప్పకుండా వెళ్తున్నావా వెంకయ్య అనగా శ్రీ స్వామివారు "వారం తర్వాత వచ్చి చెబుతాలే" అన్నారు. వారం తిరగకుండానే మా పెదనాన్న మూడు సంవత్సరాల ఓబయ్య నాయుడు గారు మరణించారు. మా నాయనమ్మ అప్పుడు అనుకున్నది వెంకయ్య మాటకు అర్థం ఇదే అని. మరొక రోజు

ఉదయాన్నే వచ్చి పిన్నమ్మ నాకు సద్దన్నము కలిపిపోయి అన్నారు. మా నాయనమ్మ కలిపి తీసుకొస్తుండగా నువ్వు వద్దు చిన్నాయనకి ఈయ్ అన్నాడు. మా తాతగారు దోసిట్లో పూస్తూ ఉండగా అటువైపు కొంచెం, ఇటువైపు కొంచెం చల్లి కొంచెం తాగారు. తర్వాత మా నాన్నగారికి ఆరోగ్యం బాగా లేనప్పుడు వెంకయ్య వాడికి చెయ్యి చూడు అని అడిగింది. అప్పుడు వెంటనే స్వామివారు “ఆయనకేం లేమ్మా బాగుంటాడు 73 సంవత్సరాలు జీవిస్తారు” అని చెప్పారు. అట్లాగే జరిగింది మా నాన్నకు వివాహమై ఐదు మంది ఆడపిల్లలు గలిగాము. అందులో మొదటి బిడ్డ నేనే (గంట సుగుణమ్మ గారు). నేను తలుపూరులో చదువుకున్నాను. అప్పుడు పెసల సుబ్బరామయ్య మాస్టర్ గారు అక్కడే పని చేసేవారు. వారంటే పిల్లలందరికీ భయం. సుబ్బరామయ్య సార్ గారు ప్రేయర్ కు వస్తున్నారు...! అంటేనే ఎక్కడి వాళ్ళు అక్కడ నిశ్శబ్దంగా ఉండేవారు. కానీ సుబ్బరామయ్య మాస్టర్ గారు ఎవరిని కొట్టేవారు కాదు. అలాగే తిట్టే వారు కూడా కాదు. వారుంటే భయమే కాదు, అందరికీ గౌరవం కూడా! వారు విద్యార్థులందరినీ వెంకయ్య స్వామి వారి దగ్గరకు తీసుకెళ్లి దర్శనం చేయించేవారు. ఒకరోజు వెంకయ్యస్వామి వారితో పాటు మా చెర్లోపల్లి గ్రామానికి వచ్చారు. మేము అమ్మాయిలం కాబట్టి మా ఇంటి కాంపౌండ్ లోపలే ఉండి సార్ గారిని

పిలిచాము. సార్ గారు వచ్చి కాంపౌండ్ బయటే ఉండి పలకరించారు. మేము సార్ లోపలకొచ్చి కాఫీ త్రాగండి అన్నాం. అమ్మా! మేము స్వామి దగ్గర ఉన్నాం అలా రాకూడదు అని వెళ్ళిపోయారు. ఆ రోజు సాయంత్రం చెర్లోపల్లిలో రామాలయం వద్ద భజన ప్రారంభించారు. మేమందరం భజనకి వెళ్లాం. అప్పుడు సుబ్బరామయ్య సార్ గారు నాకు ఒక బాబా గారి పుస్తకం ఇచ్చారు. అది భరద్వాజ మాస్టర్ గారు వీరందరికీ ఇచ్చారు. నాకు ఇచ్చిన పుస్తకంలో కొన్ని తప్పులను శ్రీ భరద్వాజ మాస్టర్ గారు అండర్లైన్ చేసి ఇచ్చారు. అది ఇప్పటికీ నా దగ్గరే ఉంది గురు ప్రసాదంగా భావించి గుర్తుగా అలాగే ఉంచుకున్నా" అని చెప్పారు.

సుగుణమ్మ గారు 10.8.2022 న నాకు (ఉమా మహేష్ గారు) ఫోన్ లో ఇంకా ఇలా చెప్పారు. మా అమ్మ పుట్టినిల్లు, నాన్నమ్మ గారి పుట్టిన ఇల్లు ఇద్దరిదీ రాజా పద్మాపురం అని చెప్పారు. అటు తర్వాత నాకు వివాహమై కర్ణాటక రాష్ట్రంలోని షోలాపూర్ కి వెళ్ళిపోయాము అక్కడ మా వారు కాంట్రాక్టర్ ఒకరోజు మా నాన్నగారి వద్ద నుండి మమ్మల్ని రమ్మని ఉత్తరం వచ్చింది. మేము మరియు మా చిన్నాన్న కొడుకులు అందరము చెర్లోపల్లి చేరుకున్నాం. అప్పుడు మా నాన్నగారు అన్నారు వెంకయ్య స్వామి వారు చెప్పిన 73 సంవత్సరాల గడువు తీరింది ఇక నేను వెళ్ళిపోతాను అన్ని సిద్ధం

చేయండి అన్నారు. అప్పుడు వెంటనే మేమున్నాం. నాన్న నీకేం పరవాలేదు బాగున్నావు అని చెప్పాను. వినలేదు మా చిన్నాన్న కొడుకులు కూడా అదే విధంగా చెప్పారు. అప్పుడు మా నాన్నగారు అన్నారు ఒరేయ్ వెంకయ్య స్వామి మాట ఎప్పటికీ పొల్లు పోదు కచ్చితంగా జరిగి తీరాల్సిందే, ఆయన మహానుభావుడు కాబట్టి ఇది కూడా జరిగి తీరుతుంది, మీరు అన్ని సిద్ధం చేయించి ఉంచండి అని అన్నారు. మా నాన్నగారి మాట మీద గౌరవంతో అన్ని సిద్ధం చేశారు ఆ రోజు 03.12.1999 ఉదయం 10 గంటల సమయంలో మానాన్నగారు ఇంట్లోనే వెంకయ్య స్వామి వారి నామస్మరణ చేస్తున్నారు. ఊరు అందరూ వచ్చారు మా నాన్నగారికి కాస్త నీరసం వచ్చింది. వారు ఇంట్లో నుండి బయటకు వస్తున్నారు గడప దగ్గరకు వచ్చేలోగా నీరసం ఎక్కువై వాలిపోతున్నాడు మేమందరం వెళ్లి పట్టుకున్నాం. బయటికి తీసుకొచ్చాం మా నాన్నగారిని పడుకోపెట్టాము నాడీ తగ్గిపోతుంది మా నాన్న స్మరణ ఆగింది. నేను నాన్న స్వామిని మనసులోనే తలుచుకో అన్నాను సరే అన్నట్టుగా సైగ చేశారు. అందరూ ఓం నారాయణ ఆదినారాయణ అంటూ తదేకంగా వారి వైపు చూస్తున్నాము. వారు మనసులోని స్మరణ చేస్తూ అందరూ చూస్తుండగానే భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్యస్వామి వారిలో ఐక్యమయ్యారు. శ్రీ స్వామివారు

చెప్పిన విధంగానే మా నాన్నగారు 73 సంవత్సరాలు జీవించారు. ఆ మహానుభావుడు నిరంతరము మమ్మల్ని కాపాడుతూనే ఉన్నారు.

🙏🙏🙏

శ్రీ గురుభ్యోన్నమః

హైదరాబాద్ నుంచి ఒక భక్తుడు  తనకు జరిగిన అనుభవాలను ఇలా పంచుకుంటున్నారు:

సార్, అమ్మగారు నాతో  మొదటినుంచి తల్లిదండ్రులను సరిగా చూసుకోవాలని ఎక్కువగా చెప్పేవారు.  మా నాన్నగారు కాలం చేసిన తర్వాత మా అమ్మగారు నా దగ్గర ఆరు నెలలు, మా అన్న గారి దగ్గర ఆరు నెలలు ఉంటూ వస్తున్నారు.  కానీ కరోనా  మూలంగా, మరి కొన్ని కుటుంబ కారణాల వల్ల మా అమ్మగారు చాలా రోజులు నా దగ్గరే ఉన్నారు. ఆ సమయంలో మా అమ్మగారితో కొద్దిగా మాటలు వచ్చి మా అమ్మను చూసుకోవడానికి కొద్దిగా  ఇబ్బంది అయింది.  ఆ సమయంలో ఒక రోజు ఉదయం మా HOD గారి నాన్నగారు మార్కాపురం నుంచి ఫోన్ చేసి కుశల ప్రశ్నలు అడిగి మీ అమ్మ గారిని  జాగ్రత్తగా చూసుకోమని  చెప్పి ఫోను పెట్టేశారు. ఆయన నాకు ఫోన్ చేయటం అదే మొదటిసారి.  మరలా

ఇప్పటి వరకు నాకు ఫోన్ చేయలేదు. సార్ సర్వ సమర్ధుడు, సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, విశ్వ విభునిగా ఉండి ఆయనను ప్రేరేపించి నాకు హితవు చెప్పించి మా మనసు మార్పించి మా అమ్మగారితో సరిగా ఉండేలా సరైన సమయంలో బోధ చేశారు. లీలా రూపంలో సార్ కృప చూపిన తర్వాత అయినా నేను సార్ కోరిన పని చేసేలా నాకు శక్తిని ఇమ్మని ప్రార్థిస్తున్నాను. సార్, "మీరు నన్ను వదిలినా - నేను మిమ్మలను వదలనని" మన వెంట సమాధి అయిన తర్వాత కూడా వచ్చి మనలను సన్మార్గంలో నడిపిస్తున్నారు. కనీసం ఇప్పటినుండి అయినా సార్ చెప్పినట్లు నడుచుకునేటట్లు సద్బుద్ధిని ఇవ్వమని ఆ సద్గురు మూర్తిని హృదయపూర్వకంగా వేడుకొనుచున్నాను.

మరొక అనుభవము: పై అనుభవం జరిగిన కొద్దిరోజులకు మా ఇంటి ఆవిడకి, వారి బంధువుతో మాటా మాటా పెరిగి, తన తప్పు లేకపోయినా చాలా మాటలు అన్నారు. ఆమె చాలా బాధ పడి నన్ను ఫోన్ చేసి వాళ్ళతో పోట్లాడమని అడిగింది. **నాకు మాత్రం వారి మధ్య మాట్లాడటం ఇష్టం లేదు మరియు సార్ చెప్పినట్లు ఋణానుబంధం వల్ల అలా సంభాషణ జరుగవచ్చని అనుకున్నాను.** అందువల్ల నా భార్యకి నా మీద చాలా కోపం వచ్చింది. నేను రోజు కాలేజీలో మధ్యాహ్నం భోజనం


చేసేటప్పుడు  సార్ ఆడియో సత్సంగం వింటుంటాను. మరుసటి రోజు ఆడియో వినే ముందు సార్ ని పై సమస్యకి ఏదైనా సమాధానం చెప్పండి అని ప్రార్థించి  యాదృచ్ఛికంగా ఒక ఆడియో  లింక్ ప్లే చేశాను.  నేను నమ్మలేని విధంగా భరద్వాజ మాస్టర్ గారు నెల్లూరు నిప్పో ఫ్యాక్టరీలో పనిచేసే వ్యక్తికి ఋణానుబంధంని గురించి చెప్పిన విషయం ప్రస్తావనకు వచ్చింది. ఆ లింకును నా భార్యకి పంపించి వినమని చెప్పాను.  ఆమె విని మనస్సు ఎంతో తేలిక  అయిందని, సార్ వివేకాన్ని భోదించారు అని నాకు ఫోన్ చేసి  పంచుకుంది.  ఈ సంఘటన జరిగే  ముందు రోజు  సార్ నాకు కలలో కనిపిస్తే, సార్ కి చాలా ముద్దులు పెట్టాను చివరగా సార్ నాకు నుదుటన ఒక ముద్దు పెట్టారు అంతలో మెలుకువ వచ్చింది.  సార్ ను అంతగా ముద్దు పెట్టే విధంగా ఏం చేసానా?  అని అనుకున్నాను.  ఆ రోజు మధ్యాహ్నం జరిగిన ఆడియో  సంఘటన వల్ల అందరి మనసులు కుదుట పడ్డాయి.  **ముఖ్యంగా మమ్ములను "చెన్న బసవప్ప - వీరభద్రప్ప"  వలె రాగద్వేషాలలో  చిక్కుకోకుండా కాపాడి,  సన్మార్గాన నడిచేటట్లు  మార్గాన్ని చూపించారు**. ఈ వివేకం ఎల్లకాలం నిలిచేలా చూడమని కోరుకొంటూ సార్  కి  మా హృదయపూర్వక నమస్కారములు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

**25-Nov-2001**

1. సంతోషం గానీ దుఃఖం గానీ కలిగినప్పుడు నిర్లిప్తంగా ఉండాలి మరియు కూలి వాడిగా అంటే ఫలితం మీద ఆశ లేకుండా ఉండాలి
2. సత్యం తప్పకుండా తప్పకుండా ఉండాలి
3. ఋణానుబంధం విశ్వసించి దాని ప్రకారం నడుచుకోవాలి
4. భరద్వాజ మాస్టర్ కు ఇష్టమైన భజన శ్లోకం

    గురు మహిమ గురు మహిమ - అద్భుత మహిమ గురు మహిమ


    గురు మహిమ గురు మహిమ - అనంత మహిమ గురు మహిమ

    గురు మహిమ గురు మహిమ - కిం వచనీయం గురు మహిమ

5. తప్పు చేయడం మానవ సహజం అది తప్పు అని తెలిసిన తర్వాత పశ్చాత్తాపం చెందడం మొదటి మెట్టు. పశ్చాత్తాపం ఎలా ఉండాలంటే అలాంటి తప్పు మరలా చేయకూడదు మరియు చేయకుండేటట్లు (చేయమని) చూడమని భగవంతుని ప్రార్థించాలి
6. తప్పుడు పనులు avoid చేయటానికి ధర్మం తప్పిన మాట ఇచ్చి చేయకుండా ఉండటం మొదలైనవి పర్వాలేదు.








ఉదా: భరద్వాజ మాస్టర్ స్నేహితునితో పిక్నిక్ కి వస్తానని చెప్పి తర్వాత వాడి చెడ్డ ఆలోచన తెలుసుకుని పిక్నిక్ కి వెళ్లకుండా విరమించుకోవడం.

## 16-డిసెంబర్-2001


మనం ఒకరి మెప్పు పొందాలని కోరిక ఉంటే మనం వాళ్ళ గుణాలన్నీ కోరుతున్నట్లు **ఉదాహరణకు** కిరాణా కొట్టు వాడి మెప్పు పొందే చాక్లెట్స్ మొదలైనవి దొరుకుతాయి; బ్రాందీ షాప్ వాడిని పొందితే బ్రాందీ సీసాలు దొరుకుతాయి; ఇట్లాంటి వాళ్ళ మెప్పు పొందాలని చూస్తే మనకి వాళ్ళ గుణాలన్నీ వస్తాయి అందువలన ఎవరి మెప్పు కోసం చూడకూడదు

## తేదీ తెలియదు:


- డైరీ ఇంపార్టెంట్ గా వ్రాయాలి ఏ ఫుడ్ తిన్నామో నోట్ చేయాలి
- We must put our efforts. Efforts పెట్టకుండా సాయి కాపాడు కాపాడు అని అంటుంటే పోరా అని సాయిబాబా అంటారు
- పనిచేసే చోట జెర్రి ని చూసి సార్ కి  చెప్తే “దాన్ని చూస్తూ ఉంటే చంపాలి అనిపిస్తుంది  పని కానీయ్” అన్నారు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# శ్రీ సార్ లెటర్లు

## 16-03-1999 న శ్రీమతి లక్ష్మక్క గారికి : శ్రీ దర్గాస్వామి సందేశం (మార్జాల కిషోర న్యాయం) - శ్రీ సార్ వివరణ

గొలగమూడి

16-03-1999

పూజ్య గురుబంధు శ్రీమతి లక్ష్మక్క గారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు. ఉభయకుశలోపరి. మీ సత్సంగం తరఫున శ్రీ దర్గా స్వామి వారితో మీ అందరి అనుభవాలు వ్రాసి పంపించారు. చాలా సంతోషము. శ్రీ దర్గాస్వామి వారిని చూచే భాగ్యము నాకు కలుగలేదు. శ్రీ స్వామి వారి దయ ఎలా ఉంటే అలాగే జరుగుతుంది.


మీతో వారు మాట్లాడిన మాటలన్నీ ఒక ఎత్తైతే "పిల్లి, పిల్లను పట్టుకోవడం" అన్నమాట ఒక ఎత్తు. ఇందులో మనము పిల్లల వంటివారము, ఆ సద్గురుమూర్తి పిల్లిలాంటి వారు. వారు మనలను ఎంతో జాగ్రత్తగా పట్టుకొని గమ్యం చేరుస్తున్నారు. గనుక మనకెలాంటి చింతలేదు. మన కర్తవ్యమొక్కటే - కదలకుండా ఉండటం. ఆ సద్గురుమూర్తి క్షేమంగా మనలను గమ్యం చేర్చేందుకు ఆస్కారమివ్వడమే. ఆచరణకు ముందు మన హృదయంలో అలాంటి మార్పు జరగాలి గదా ? ఆ మార్పు తెచ్చే బాధ్యత శ్రీ

గురురాయునిది. మనకు తెలియకుండానే మన హృదయంలో అలాంటి మార్పు తెస్తారు. **మనకు జరిగే సన్నివేశాలన్నీ "మన మంచికే సద్గురు మూర్తి జరిపిస్తున్నారు" అన్న ఎరుక ఏమారకుండా, మనకు వ్యతిరేకంగా ఉన్న వాటికి కూడా కృతజ్ఞతా భావంతో ఉండాలట.** ఎందుకంటే ఆ సన్నివేశం ప్రస్తుతానికి మనకు వ్యతిరేకంగా మన దృష్టిలో ఉండవచ్చు. కానీ శ్రీ సద్గురు మూర్తికి అది మన మంచికేనని చక్కగా తెలుసు. గనుకనే ఆ సన్నివేశం జరుగనిస్తున్నారు. పిల్లి తన పిల్లను పట్టుకొని కొత్త స్థలానికి చేర్చేటప్పుడు, ఆ పిల్లకు ఎంతో అసౌకర్యంగా బాధగా కూడా ఉంటుంది. కానీ పిల్లిపిల్ల క్షేమాన్నే దృష్టిలో పెట్టుకొని తల్లి అలా చేస్తుంది. గనుక తమకు నేను చెప్పనక్కరలేదు. తన కప్పచెప్పబడ్డ ప్రతి పైసాను భగవంతుని వద్దకు చేర్చే బాధ్యత శ్రీ సాయినాథుని భుజస్కందాలపై ఉంది. ఆచరణను అనుభవం ద్వారా తేవచ్చు. మాటలు చెప్పి మన నడవడి మార్చవచ్చు. మాటలకందని విధంగా దృష్టి తోనే మనలో మార్పు తేవచ్చు. **ఏది ఏమైనా ఆ శ్రీ గురురాయుని చేతిలో కీలుబొమ్మల వలె ఆడడం తప్ప మనకు స్వేచ్ఛ లేదని గుర్తించి మనకు నలుమూలల నుంచి వచ్చే సలహాలు శ్రీ గురుమూర్తి మనపై ఎనలేని దయతో పంపినవేనని మన సాధనకు పనికి వచ్చే సూచనలు సలహాలు పాటిస్తుంటే క్షేమంగా గమ్యం చేరుతాము. వివేకం పెంచుతారు. సర్వం చూస్తారు. లౌకిక, ఆధ్యాత్మిక బాధ్యతలు మనకేమీ లేవు. మన బాధ్యతలన్నీ వారివే.**


శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి

శ్రీ దర్గాస్వామి

[redacted]
**మాత్రం నమస్కరిస్తూ పఠన, మనన, నిధి ధ్యాసలు చేస్తుంటే సర్వం వారు ఒనగూర్చుతారు.**

మనం వారి మాటలు అర్థం చేసుకున్నా, చేసుకోకపోయినా ఆ విశ్వరూపుడు మనలో ప్రేరణ పెట్టి మనలో అవసరమైన మార్పు తెచ్చి తీరుతారు. మన రైలు track పైన ఉంటే గమ్యం చేరడం తధ్యం. మన బోగీలు పట్టాలు తప్పితే మరుక్షణమే accident, గమ్యం చేరలేము.

శ్రీ గురుమూర్తి మనకు తగు ఆచరణ, మార్పు తీసుకు రావాలని ఆశిస్తూ

నమస్కారములతో


సుబ్బరామయ్య

మర్కటకిశోర న్యాయం కాకుండడమే మన అదృష్టం. మర్కట కిశోర న్యాయంలో కోతిపిల్ల తల్లిని పట్టుకోవాలి గదా. గనుక పిల్ల కోతికి బాధ్యత ఉంది, మీకలాంటి బాధ్యతలేదు చాలా సంతోషం.

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## నిత్య సత్యులు శ్రీ సార్

శ్రీ రామకృష్ణ బట్టు శ్రీ సుబ్బరామయ్య సార్ విశ్వ విభుడై అన్ని పరిస్థితులలో ఎలా నడిపిస్తున్నారో చెప్పటానికి కొన్ని అనుభవాలు: మా కంపెనీ లో



"Mines Digitalization" టీమ్ కి చెందిన అందరమూ గత కొద్ది నెలలుగా ఎంతో కష్టపడినప్పటికీ ఆశించిన రిజల్ట్స్ రాక కొంత నిరుత్సాహంగా ఉన్నాము. ప్రాజెక్ట్ ఆలస్యం అయినందుకు మా Client నుండి ఎన్నో కంప్లైంట్స్ మా Top Management కి వెళ్లాయి కూడా. ఈ పరిస్థితులలో Client తో కలిసి Logic verify చేయటానికి నేను 11-Jul-2022 రాజస్థాన్ వెళ్లి దాదాపు 2 వారాలు ఉన్నాను. ఈ సమయంలో మా టీమ్ program changes చేసి నాకు testing కోసం పంపించారు. నేను 2,3 sample cases టెస్ట్ చేసి బాగుంది కదా అని "Program is working fine. మా బాధ్యత అయిపోయింది,.... మీ తిప్పలు మీరు పడండి...." అని అర్థం వచ్చేలా కొంచెం ఘాటుగానే Client కి.... వాళ్ళ Mines లో ఒక చెట్టు క్రింద కూర్చునే message ready చేసేశాను. ఇక confident గా మెసేజ్ పంపించేద్దాం అనుకునే సమయానికి ఎందుకో తలెత్తి చుస్తే "STEEP DESCENT" అనే రోడ్ సైన్ కనిపించింది. అది చూసి "నా మెసేజ్ ని అలాగే client కి పంపిస్తే, బాగా క్రిందకి (ఇబ్బందిలో) పడిపోతావు" అని శ్రీ సుబ్బరామయ్య సార్ నాకు వార్నింగ్ ఇస్తున్నారు అనిపించింది. కానీ ఆశ చావక, కొంచెం వేరే వైపు నడిచి, అక్కడ నుండి పంపాలి అనుకుంటూ వెళితే అక్కడ "SPEED LIMIT" అనే బోర్డు కనిపించింది. ఇక లాభం లేదనుకుని, ఆ మెసేజ్ delete చేసేసి, మరిన్ని tests చేయమని మా టీమ్ ని అడిగాను. తీరా test చేస్తే, దాదాపు సగం

cases పైగా ఫెయిల్ అయ్యాయి. అప్పుడు 'దేవా! ఆ రోజు sign boards రూపం లో రక్షించావా తండ్రీ' అని నమస్కరించుకున్నాను. **అన్ని చరాచర ప్రాణి కోటి, వస్తు సముదాయ రూపం లో కూడా ఉండి మనల్ని కంటికి రెప్ప వలె కాపాడేది, నడిపించేది ఆ విశ్వ విభుడే కదా.**

మేము శ్రీ సార్, అమ్మగారి దయ వలన చెన్నై లోనే ఒక gated community అపార్ట్మెంట్స్ లో కి మే 2022 లో అద్దెకి మారాము. ఇక్కడ కొంచెం సుఖంగా ఉండే సరికి, నన్ను ఏ కష్ట పరిస్థితులలో నుండి భగవంతుడు రక్షించి, ఇక్కడికి సుఖంగా తీసుకొచ్చాడో మరచిపోయి, ఆయనకు ఇష్టమైన సత్యం, ధర్మం విస్మరించి, కొన్ని వ్యామోహాలలో పడిపోయాను. ఆ సమయం లో మా owner గారి ఆరాధ్య దైవమైన "శ్రీ కంచి పరమాచార్య వారి" ఫోటో రూపంలో నుండి 'నా తప్పుడు ఆలోచనలను సరి చేసుకోమని' గట్టిగా అనిపించింది. దాంతో చెంపలేసుకుని, నన్ను మళ్ళీ సన్మార్గంలో పెట్టినందుకు పరమాచార్య వారికీ, శ్రీ సార్ గారికీ నమస్కరించుకున్నాను. ఈ మహాత్ములు నిరంతరం మనను కనిపెట్టి మనకు సన్మార్గంలో పెట్టడానికి ఆ విశ్వవిభుడు దాల్చిన రూపాలు అనేది సమాధి అనంతరం కూడా నిత్య సత్యులుగా నడిపించే ఇట్టి అనుభవాల వల్ల ఎరుక పడుతుంది.

**------- సద్గురు దేవా శరణం శరణం --------**